మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
ఆదివారం | 29 | అక్టోబర్ | 2023 | పేజీలు : 11



# తుమ్మలవన్నీ అబద్ధాలు

- నువ్వు నిజాయితీపరుడవైతే పామాయిల్ తోటలెక్కడివి
- కేసీఆర్‌తో పోల్చుకునే స్థాయా నీది...?
- తుమ్మలపై మంత్రి పువ్వాడ ఫైర్

**ఖమ్మం, అక్టోబర్ 28(మనం న్యూస్):** ఈ జిల్లాలో ఇద్దరు నాయకులు పార్టీకి ఏమి చేశారు అనేది సీఎం కేసీఅర్ నిన్న స్పష్టంగా చెప్పారు. నువ్వు పార్టీకి చేసిన మేలు ఏమిటి అని ప్రశ్నించారు..? పదవుల కోసం నీచ స్థితికి పోతూ కెసిఆర్ పై మాట్లాడడం సిగ్గు చేటు అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఫైర్ అయ్యారు. స్వరాష్ట్ర ఉద్యమ సమయంలో నువ్వు లేవు. నీ మీద ఆధారపడి ప్రభుత్వం రాలేదు. అసలు జై తెలంగాణ అని ఎప్పుడైనా అన్నవా.. అన్నొడిని జైల్లో పెట్టించావని విమర్శించారు. కేసీఆర్‌కు మంత్రి పదవి ఇప్పించానని తుమ్మల పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అపజయం ఎరుగని నాయకుడు కెసిఆర్.. మీరు వరుసగా అపజయం పొందుతున్నారు. కేసీఅర్‌ని మీతో పోల్చుకుంటున్నావా అని విమర్శించారు. గతంలో మీ ఇద్దరు నాయకులు చెప్పిన వారికే టికెట్స్ ఇచ్చారు. మీ మధ్య గొడవలతో పార్టీని నట్టేట ముంచారు. మీరు మీరు కొట్టుకుని పార్టీని బద్నాం చేశారు. నా మంత్రి పదవి కోసం కందాలకు కేటీఆర్ డబ్బులు ఇవ్వడం ఏమిటి..? తెలిసి మాట్లాడుతున్నావా లేకా అజ్ఞానం తో మాట్లాడుతున్నావా..? లేక ఏదో అనాలి కాబట్టి అంటున్నవా..? కొంచెమైనా సోయితో మాట్లాడాలని సూచించారు. బాచుపల్లి మమత కాలేజ్ విషయంలో కేటీఆర్ భాగస్వామ్యం అని అంటున్నారు. అసలు నీకు ఎడ్యుకేషనల్ సొసైటీ గురించి తెలుసా.. ఖమ్మం కళాశాలను విస్తరించి హైద్రాబాద్ లో పెట్టిన. దానిలో వాటాలు ఎలా ఉంటాయి..?నువ్వా నిజాయితీ పరుడవు అని చెప్పుకుంటున్నవ్.. నిజంగా నిజాయితీ పరుడివి అయితే ఆ ఫామాయిల్ తోటలు అన్ని ఎక్కడివి..? బిఆర్ఎస్‌లో మంత్రి పదవి కి ముందు.. మంత్రి పదవికి తరువాత ఎన్ని వందల ఎకరాలు సంపాదించావు.. మర్చిపోయావా..?నీ రాజకీయ జీవితం గురించి ప్రజలకు బాగా తెలుసు. ఎంత మంది రాజకీయ నాయకులను బొంద పెట్టావో, ఎంత మంది రాజకీయ జీవితం నాశనం చేశావో జిల్లా నాయకులకు తెలుసునన్నారు. నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలు. అడ్డదిడ్డమైన మాటలు నీకే సాధ్యం.నేను ఎప్పుడూ ఎక్కడా భూములు కబ్జా చేయలేదు. ప్రభుత్వం అధికారికంగా ప్రవేశపెట్టిన జీఓ 59 ద్వారా, చట్టం ప్రకారం డబ్బులు కట్టి రోడ్ ను కొనుక్కున్న. అది కూడా విలాసాలకు కాదు.. హాస్పిటల్ కు వెళ్లేందుకు దారి మాత్రమే. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనుభవించాల్సిన అనేక పదవులు స్వార్థంతో సొంత పార్టీ ఎమ్మెల్యే లను ఓడగొట్టి నువ్వు ఒక్కడివే అనుభవించావు. మొదట సైకిల్.. తరువాత కారు.. ఇప్పుడు చేతి గుర్తు.. నీ నిబద్ధత ఏమిటో ఇక్కడే అర్థం అవుతుందన్నారు. కేవలం పదవుల కోసమే తప్ప ప్రజలకు మంచి చేయాలని నీకు ఎప్పుడు లేదన్నారు. నిజంగా పదవులు అవసరం లేదు అన్నొడివి మళ్ళీ కాంగ్రెస్ లో చేరి ఎమ్మెల్యే పదవి కోసం ఆరాటపడరు. ఖమ్మం జిల్లాలో నువ్వు మంత్రిగా ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నా తెచ్చావా. నువు జిల్లాకు చేసింది శూన్యం. ఇప్పటికైనా నీ అహంకారం 2లో..



# ఖమ్మంలో అరాచక పాలన

_ డిశెంబర్ 3న రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం : తుమ్మల
_ కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

**ఖమ్మం, అక్టోబర్ 28(మనం బ్యూరో):** ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్‌కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపును ఆకాంక్షిస్తూ ప్రముఖ న్యాయవాదులు శరత్ కుమార్ రెడ్డి, కాటమనేని.రమేష్ పట్టాభి , స్వామి రమేష్ , నిరంజన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నా గేశ్వరరావు మాట్లాడుతూ నా నలబై ఏళ్ల రాజకీయ జీవితం లో ఇంత అరాచకం చూడలేదన్నారు. ఖమ్మంలో అక్రమ కేసులు నమోదు తో నియంత పాలన సాగుతుందన్నారు. డిసెంబర్ 3న అక్రమ కేసులకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామన్నారు. అక్రమ కేసులపై లీగల్ టీమ్ అండగా ఉండాలని కోరారు. నవంబర్ 30 న ఖమ్మం ప్రజానీకం చారిత్రక తీర్పు ఇవ్వాలని కోరారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వం లోనే దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఎల్పీ నేత బట్టి.విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, పట్టణ అధ్యక్షులు జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# అవాకులు చెవాకులు పేలిన కేసీఆర్

- ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదు
- నాకేం పైరవీలు చేశారో, కాంట్రాక్ట్లు ఇచ్చారో చెప్పాలి
- నెలలో 27 రోజులు ఫామ్ హౌస్‌కే పరిమితం
- పాలేరు సభలో నా పేరు తలిచే దమ్ము లేదు
- కాంగ్రెస్‌కు 82 సీట్లు వస్తాయి
- కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, అక్టోబర్ 28(మనం బ్యూరో):** పాలేరు సభలో కేసీఆర్ అవాకులు చెవాకులు పేలారని, ఆయనకు ప్రజాస్వామ్యం పేరు ఎత్తే అర్హత లేదని కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రెండో విడత బస్సు యాత్రలో తెలంగాణ ఆవశ్యకత, అవసరం, ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇబ్బంది పెట్టిందో చెప్పబోతున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం, డబ్బు మదం అనే పదాలు వాడారు....అసలు ప్రజాస్వామ్యం అంటే అర్థం కేసీఆర్‌కి తెలుసా అని ప్రశ్నించారు. పాలేరు సభలో నీ పక్కన ఉన్న వాళ్ళు ఏ పార్టీలో గెలిచారో నీకు తెలిసే మాట్లాడారా....ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది నువ్వు....కాంగ్రెస్ లో గెలిచిన వారిని నువ్వు చేర్చుకున్నావ్....వాళ్ళని నువ్వు కొనుక్కుని ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతావా....నీకు ప్రజాస్వామ్యం అనే పదం వాడే అర్హత నీకు ఉందా ప్రశ్నించారు. డబ్బు, అధికారం అనే మదంతో మాట్లాడేది నువ్వు....నాలుగు కాంట్రాక్టులు, పైరవీలు చేసి మేము డబ్బు సమపాదించామా....తడిబట్టలతో వస్తా. మీరు వస్తారా....సవాల్ విసురుతున్న....భగవంతుడు శిక్ష మీకు వేస్తాడో నాకు వేస్తాడో చూద్దాం....తేదీ మీరు చెప్పండి నేను వస్తా సవాల్ విసిరారు. హుజురాబాద్ లో ఈటెల ను ఓడించడానికి మీరు దళితబంధు పెట్టినా మిమ్మల్ని ఓడించారు. సత్తుపల్లి, పాలేరు,హుజురాబాద్ లోనే దళితులు ఉన్నారా.....మిగతా నియోజకవర్గాల్లో లేరా...ఒక్కో నియోజకవర్గానికి 100 మందికి దళిత బంధు అమలు. ఇదేనా మీ చిత్తశుద్ధి అని అన్నారు. మేము గ్యాస్ 500 అంటే మీరు 400 అన్నారు. ఇదికాపీ కాదా....ఇపుదు మాత్రం మీరు 2లో..

### ముప్వ విజయబాబు కొండూరు సుధాకర్ ఆధ్వర్యంలో

# పొంగులేటి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి అక్టోబర్ 28(మనం న్యూస్):** సత్తుపల్లి పట్టణం పరిధిలోని సిద్ధారం రోడ్ కొండూరు సుధాకర్ క్యాంప్ కార్యాలయంలో, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ, మాజీ పార్లమెంటు సభ్యులు, టిపిసిసి ప్రచార కమిటీ కో చైర్మన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ,సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ , ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్, టిపిసిసి మేనిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ్ బాబు, శర్ లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ రఘునాథ్ యాదవ్ హాజరై పొంగులేటి శీనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పొంగులేటి శ్రీనన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు, అనంతరం రఘునాథ యాదవ్ ను శాలువతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పొంగులేటి, తుమ్మల, మువ్వా, కొండూరు అభిమానులు పాల్గొన్నారు.....

## 15 వ బెటాలియన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




**సత్తుపల్లి అక్టోబర్ 28(మనం న్యూస్):** సత్తుపల్లి మండలం పరిధిలోని బి.గంగారం గ్రామాల్లో శనివారం 15 వ ప్రత్యేక పోలీసు పటాలము, పోలీసు ఫ్లాగ్ డే-2022 దినోత్సవాలలో భాగంగా దేశ శాంతి భద్రతల రక్షణలో విధి నిర్వహణలో ఉండి తమ ప్రాణాలను సైతం కోల్పోయిన పోలీసు అమరవీరుల ఆత్మశాంతి కొరకు తలపెట్టిన శాంతి ర్యాలీ ని గంగారం గ్రామములో ఘనంగా నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీని పటాలపు కమాండెంట్ పి.వెంకట్ రాములు జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధి పటాలపు కమాండెంట్ పి.వెంకట్ రాములు మాట్లాడుతూ, సమాజ రక్షణ కొరకు అసువులు భాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ఈ శాంతి ర్యాలీని నిర్వహించటం చాలా గొప్పవిషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పటలపు సహాయ దళాధిపతులు యం.ఉదయ్ భాస్కర్ రావు , ఆర్.నాగేశ్వర రావు, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పటాలపు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు,.....

## తుమ్మలవన్నీ అబద్ధాలు

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించుకో.. కెసిఆర్ మీద అవాక్కుకు చెవాక్కులు పేలితే ప్రజలే బుద్ధి చెబుతారని, ఈసారి నిన్ను ఇంటికి పంపించడం తథ్యమని హెచ్చరించారు. ఎంపి వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ పొంగులేటి, తుమ్మల ఇద్దరు కూడా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలో చేరి పార్టీని నాశనం చేయాలని చూశారని, కెసిఆర్ ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీకి వెన్ను పోటు పొడిచింది మీరిద్దరేనని అన్నారు. పాలేరు సీట్ కావాలి అని పోరాడి, పోటీ చేస్తా అని చెప్పి దాన్ని వదిలి ఇప్పుడు ఖమ్మంలో పోటీ చేస్తున్నావు. ఇది నీ స్వార్థం కాదా అన్నారు. మీరు సొంతంగా పోటీ చేసి గెలవండి అప్పుడు మీ శక్తి యుక్తులు ప్రజలకు తెలుస్తుందన్నారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేసీఆర్ మాటలు 100 కు 100 శాతం కరెక్ట్ అని అన్నారు. తెలంగాణ బిల్లు పెటినప్పుడు మొదటి ఓటు వేసిన వ్యక్తిని నేను. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నా నిబద్ధత వల్ల ఎంపీగా అఖండ మెజారిటీ సాధించానని, అధి కూడా నువ్వే గెలిపించావూ అని అంటున్నావు, ఇంత కంటే సిగ్గు చేటు మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. రాజకీయాలకు రాక ముందు కూడా ప్రజలకు సేవ చేస్తూనే ఉన్నానని, అది తెలుసుకుని మాట్లాడాలని తెలిపారు. ఎంఎల్సి తాతా మధు మాట్లాడుతూ పాలేరులో మా నాయకుడు కెసిఆర్ చేసిన అన్ని మాటలు అక్షర సత్యమని, ఈ జిల్లాలో పదవులు అనుభవించి వేరే పార్టీలోకి చేరి ఈరోజు దయ్యాలు వేదాలు వల్లించినట్టు వుంది మీ వ్యవహారమని విమరిశంచారు. కెసిఆర్కి మంత్రి పదవి ఇప్పించానని సిస్సిగ్గుగా అన్నావు. అసలు కేసీఅర్కి నువ్వు మంత్రి పదవి ఇప్పించడం ఎంటి..?తెలుగు దేశం ప్రభుత్వంలో నీకు మంత్రి పదవి ఎలా వచ్చిందో చెప్పమంటావా. పాలేరులో ఆరోజు ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్ళక ముందే నేను పోటీ చేస్తా అని నాకు చెప్పింది నువ్వు కాదా... గతం మర్చిపోకు. మళ్లీ గతిలేక నన్ను కెసిఆర్ నిలబెట్టాడు అని చెబుతావా..బిఆర్ఎస్ అభ్యర్థులను దగ్గరుండి ఓడించినది మీరు కాదా..? నిన్ను ఓడించింది పొంగులేటి అని నువ్వే స్వయంగా చెప్పి ఇప్పుడు ఇద్దరూ కలిసి చెట్టపట్టలు వేసుకుని తిరుగుతుంటే జనాలు చూసి నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు. ప్రజలు చైతన్యవంతులు కెసిఆర్ గారి ద్వారా లబ్ధి పొందిన మీరు, పార్టీని నాశనం చేసింది ముమ్మాటికీ మీరే.త్వరలోనే ప్రజలు మీకు బాగా బుద్ధి చెబుతారని అన్నారు. వైరా మాజీ ఎంఎల్ఏ మధన్ లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో నేను పోటీ చేస్తే పొంగులేటి వేరే వ్యక్తిని నిలిపి నా పరాజయానికి కారకులు అయ్యాడు. తుమ్మల ను దగ్గరుండి ఓడగొట్టింది కూడా పొంగులేటినే. ఇవాళ విచిత్రంగా ఇద్దరు కలవడం ఆశ్చర్యంగా ఉంది. కేసీఅర్ అను అనే స్థాయి నేకు లేదు.. నీ లాంటి వాళ్ళను ఉద్యమ సమయంలోనే కోకొల్లలు చూశారు. ,ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి నిన్న ముఖ్యమంత్రి కేసీఅర్ చెప్పిన మాటలు అక్షర సత్యం. జరిగిందే కదా చెప్పింది. మనం ప్రజలకు ఆదర్శంగా వుండాలి. ప్రజలకు అన్ని తెలుసు. నేను 2014 లో ఎమ్మెల్యే అయిన తరువాత ఎద్దైన కాంట్రాక్ట్ తీసుకున్నట్టు నిరూపిస్తే ఎన్నికల నుండి తప్పుకుంట. అనవసరంగా తప్పుడు ఆరోపణలు చేయవద్దు. ఇంతే నా మీ రాజకీయ అనుభవం.. మీ రాజకీయ విజ్ఞత ఇంతే అని అర్థం అవుతుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్రాజు, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కొండబాల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు ఆర్జెసి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అవాకులు చెవాకులు పేలిన కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

రెస్ట్ లో లేక పాలిస్తున్నారా...30 రోజుల్లో 27 రోజులు ఫామ్ హౌస్లోనే. మిగతా రోజుల్లో సొల్లు కబుర్లు, సామెతలు చెప్పడానికి కేటాయిస్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం మీరు ముఖ్యమంత్రి గా పనిచేయట్లేదు. నేను వ్యవసాయం, కాంట్రాక్టర్లు చేసి సంపాదించా. అఫిడవిట్ లో నా ఆస్తులన్నీ చూపిస్తున్నా. నువ్వు చూపించగలవా నీ ఆస్తీ అని ప్రశ్నించారు. మీ అయ్య కోటీశ్వరుడా....మరెలా వచ్చాయి ఇన్ని కోట్లు నీకు ప్రశ్నించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కోట్లు సంపాదించావ్....దేశంలో నీలాంటి పనికిరాని ముఖ్యమంత్రి లేదు...మేడిగడ్డ మేడిపండు చందంగా ఉంది...బిఆర్ఎస్కు ఏటిఎం కార్డు కాళేశ్వరం ప్రాజెక్టు అని నడ్డా, అమిత్ షా అంటూనే ఉన్నారు. దేవుడే మేడిగడ్డ రూపం లో చూపించాడు. మీ పతనానికి చివరి మెట్టు మేడిగడ్డ....సోనియమ్మ ఇచ్చి ఉండకపోతే తెలంగాణ సాధ్యం అయ్యేది కాదు అని అసెంబ్లీ లో అన్నావు....నీ మాటా మీద నీకే నమ్మకం పోతే ఎలా....ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో రైతుబంధు నవంబర్ 2 వరకు వేయమన్నారు. దాన్ని కూడా వక్రీకరించారు. నీకు భాష మీదా మంచి పట్టు ఉంది కదా దాన్ని కూడా వాడుకున్నావ్. నీకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియమావళి కి కట్టుబడి ఖర్చు పెట్టి గెలవండి చూద్దామన్నారు. ప్రతి నియోజకవర్గానికి టన్ను ల్లో డంప్ చేపించావ్. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేక 10 ఏళ్ళు మా దగ్గర ఎక్కడుంది డబ్బు. భట్టి , నేను వస్తాం. మీరు రండి. దేవుడిపై ప్రమాణం చేద్దాం . 40 లక్షల వరకు ఖర్చు మాత్రమే చేస్తానని ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. మీ పార్టీలోకి నేను వచ్చి పదవులు అనుభవించింది ఏమీ లేదన్నారు. నీ కొడుకు,అల్లుడు, నీ తొత్తులు వందలసార్లు నా దగ్గరకు వస్తే నాతో పాటు నా ఎమ్మెల్యే లను తీసుకొని వచ్చానన్నారు.

గత ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో కూడా విశ్లేషణ చేయలేని పార్టీ నీది. గెలిస్తే నీది, ఓడితే ఆ తప్పు ఇంకొకరిదా ప్రశ్నించారు. నిన్న తుమ్మల పేరు ఎంచుకున్నారు సరిపోయింది ,నా పేరు ఎత్తుకుంటే తెలిసేది నా సత్తా ఏంటో....ఇప్పటికీ చెప్తున్న 10 కి 10 కట్టుబడి ఉన్నా. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది చెప్తున్న రాసుకో అన్నారు. ధరణి పోర్టల్, నిన్ను, నీ తొత్తుల్ని తరుముతాం....ఇంటికే పరిమితం చేస్తామన్నారు. పాలేరులో కందాల ఉపేందర్ రెడ్డి కాదు నువ్వు రా కలిసి పోటీ చేద్దాం. అప్పుడు తెలుస్తుంది ఎవరి దమ్మేంటో తెలుస్తుందన్నారు. ఎవరు ఎన్ని డబ్బు సంచులతో వచ్చినా, కుతంత్రాలతో వచ్చినా గెలిచేది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. రాష్ట్రం లో 80 నుంచి 82 సీట్లు వస్తున్నాయి. ఇంకా పెరగొచ్చని విలేకర్లు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. వైరాలో కాంగ్రెస్ పార్టీనే పోటీ చేయొచ్చన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంఎల్సి బాలసాని లక్ష్మీనారాయణ, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో కేక్ కటింగ్ సంబురం

### – పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు

**ఖమ్మం రూరల, అక్టోబర్ 28(మనం న్యూస్):** పెద్ద తండా గ్రామపంచాయతీలోని ఇందిరమ్మ కాలనీలో పొంగులేటి శీనన్న జన్మదినోత్సవ కేక్ కటింగ్ వేడుకను ఏర్పాటు చేయగా శనివారం రాత్రి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీ లక్ష్మీ దంపతులు హాజరయ్యారు. కేక్ కట్ చేసి శ్రేణులకు తినిపించి ఉత్సాహపరిచారు. మహిళలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. చిన్నారులు సైతం జై పొంగులేటి.. పొంగులేటి శ్రీనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు ఇస్తూ జోష్ నింపారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి మరికొన్ని రోజులే ఉందని, ఆ తర్వాత అంతా శుభమే జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ బాధ్యులు వై ఆర్ కె, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు భద్రకాళి, షేక్ సమీరా, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నరాల నరేష్, జ్యోతి, సుజాత, కందరబోయిన వెంకట రాములు, పసుపులేటి ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వరమ్మ తృతీయ వర్ధంతి

### నామ కుటుంబ సభ్యుల నివాళి

### గొల్లగూడెం స్మృతి వనంలో తల్లిదండ్రులకు ఘనంగా నివాలర్పించిన ఎంపీ నామ నాగేశ్వరరావు దంపతులు

**ఖమ్మం, అక్టోబర్ 28(మనం బ్యూరో):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మాతృమూర్తి , పేదల పెన్నిధి, ఆపద్బాంధవురాలు, ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అంటూ జీవించినంతకాలం పేదలకు అండగా ఉండి , వారికి సంపూర్ణ భరోసా కల్పించిన నామ వరలక్ష్మీ తృతీయ వర్ధంతిని శనివారం ఖమ్మంలో కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించి, అశ్రునివాల ర్పించారు. గొల్లగూడెంలోని స్మృతి వనంలో వర్ధంతి కార్యక్రమంలో వరమ్మ కుమారులు నామ నాగేశ్వరరావు - చిన్నమ్మ దంపతులతో పాటు నామ సీతయ్య, నామ రామారావు, నామ కృష్ణయ్య దంపతులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని, వరమ్మ ఎనలేని ప్రేమను, సేవలను స్మరించుకుని, నివాల ర్పించారు. కుటుంబం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి, వరమ్మ గా ప్రసిద్ధి చెందిన వరలక్ష్మీ అమ్మ ఆదర్శవంతమైన, ఉన్నతమైన జీవితాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వరమ్మని అంతా స్మరించు కున్నారు.స్మృతివనం లోని నామ ముత్తయ్య - నామ వరలక్ష్మీ గారి విగ్రహాలకు నామ నాగేశ్వరరావు గారి కుటుంబ సభ్యులు పూల మాల వేసి, సంతాపం తెలిపి, నివాల ర్పించారు. కార్యక్రమంలో చిత్తారు సింహాద్రి యాదవ్, బోయినపల్లి కృష్ణమూర్తి, చీకటి రాంబాబు,రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్‌లాల్ గెలుపుకోసం బిఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

**ఏన్కూరు, అక్టోబర్ 24(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గెలుపును కాంక్షిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేశారు. శనివారం మండల పరిధిలోని ఏన్కూరు, టిఎల్ పేట, గార్లఒడ్డు, హిమాంనగర్, రేపల్లెవాడ, గంగుల నాచారం గ్రామాల్లో స్థానిక సర్పంచులు, నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేద్దాం-మదన్ లాల్ ను గెలిపిద్దాం అంటూ ఇంటింటికి తిరుగుతూ, గోడ పత్రికలు అంటిస్తూ ఓటర్లను వేడుకున్నారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందాయని, అభివృద్ధిని చూసి ఓటేయాలన్నారు. మదన్ లాల్ ను గెలిపించి, కేసిఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఏన్కూరులో దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలోని దుకాణాల వద్ద ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, యంద్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, ఏరువ



నవీన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీరా రైలు, షేక్ నజీర్, వేణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సండ్ర గెలుపును ఆపేదెవరు...?

...యర్రబోయినపల్లి సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్

**కల్లూరు అక్టోబర్ 28( మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గంలో ఏ నాయకుడికి సాధ్యం కానీ హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుని వరుస విజయాలతో తనదైన శైలిలో ప్రజల మన్ననలను పొందిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య గెలుపును ఆపడం ఎవరి తరం కాదని మళ్లీ ఆయన గెలుపు తధ్యమేనని యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మప్రసాద్ అన్నారు. సండ్ర వెంకట వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ప్రచారం ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ మేనిఫెస్టో లోని ప్రధానమైన అంశాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా కల్పిస్తున్నారని, ప్రతి మహిళ కష్టసుఖాల్లో పాలు పంచుకునేందుకు 400కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని, కెసిఆర్ ఆరోగ్య రక్ష ద్వారా ఆరోగ్యశ్రీని 15 లక్షలు పెంచడం జరిగిందని, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అర్హులైన పేద మహిళలకు 3000 రూపాయలు జీవన భృతి కల్పిస్తున్నారని, ఆసరా పింఛన్లు 5016 రూ. లు, దివ్యాంగులకు 6016 రూ. లు రూపాయలు వంటి అద్భుతమైన రూపకల్పనతో కేసిఆర్ మేనిఫెస్టో రూపొందించారని అన్నారు. ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ కష్టం వచ్చిందంటే నేనున్నానంటు సత్తుపల్లి నియోజకవర్గం మొత్తం కలియ తిరుగుతూ ప్రజలకు సేవలు అందిస్తున్న సండ్ర ఔన్నత్యం మరువలేనిది. నియోజకవర్గంలో ఇవాళ ఆయన సేవలు పొందిన ప్రజలే ఆయనకు సైనికులా పనిచేస్తున్నారని అన్నారు. సండ్ర సైన్యాన్ని ఎదుర్కోవాలంటే అంత ఆషామాషీ కాదని అన్నారు.సండ్రను 4వ సారి గెలిపించేదాకా విశ్రమించేది లేదని అన్నారు. ప్రజల కష్టం తెలిసిన నాయకుని కోల్పోతే మనమే



నష్టపోతామని ప్రతి ఒక్కరూ ఆయన గెలుపు కోసం పనిచేయవల్సిన ఆవశ్యకత ఉందని గ్రామస్తులకు తెలియజేశారు.అభివృద్ధి చెందిన మన గ్రామం మరింత అభివృద్ధి చెందాలన్నా సండ్ర గెలుపు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నిజాయితీకి రూపమే కందాళ

బిఆర్ఎస్ మండల నేత నెల్లూరి వీరభద్రం

**కూసుమంచి,అక్టోబర్ 28(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, నీతి నిజాయితీకి, ప్రజా సేవకు నిదర్శనమని, రాజకీయాల్లో ఆయనకి మించిన ప్రజా సేవకుడు దొరకడని, బిఆర్ఎస్ కూసుమంచి మండల నేత నెల్లూరు వీరభద్రం అన్నారు. తానొక నిప్పు కణమై కదులుతూ, రాజకీయ జగత్తులో 'కందాల' గా సాగుతూ,పేదల పాలిట పెన్నిధి గా తిరుగుతూ, నడిచొచ్చే ధైర్యంగా సాగుతున్నాడు అని కొనియాడారు. అతని మాటలే బిఆర్ ఏస్ సైనికులకు మంత్రమైప్రత్యర్థి గుండెల్లో స్వప్నం గా నిలుస్తున్నాయని అన్నారు ,నీరు గార్చే అన్యాయానికి ఎదురొడ్డి నడిరోడ్డుపై నిలిచే అక్కడికక్కడే నిలదీసే తత్త్వం ఇతను..అతనిలో నరనరాన జీర్ణించుకుని ప్రజలకు సేవ చేస్తున్నాడు అన్నారు, ఉన్నది పంచడమే తెలిసిన మహా మనిషిఅని అక్రమ సంపాదన ఎరుగని నిజాయితీ పరుడని తెలిపారు, అవినీతికి ఆమడ దూరంలో సత్యాగ్రహినిజాయితీకి నిలువెత్తు స్వరూపం అతను..అని ఉద్ఘాటించారు,ఆపదలో ఉన్న వాడికి అభయ హస్తం,అందించి నేనున్నానని భరోసా ఇస్తానని తెలిపారు, కన్నీరు తుడిచే జాలి హృదయంనేను ఉన్నానని చేప్పే కొండంత ధైర్యం కందాల సొంతం అన్నారు,అభిమానులకు అతని మాటే శిరోధార్యం.. వేద వాక్కుఅని తెలిపారు, రాజకీయాల్లో రికార్డులు సృష్టించేందుకు రాలేదు అని అన్నారు, ప్రజా అభిమానంతో చూరగొనేందుకు వచ్చేప్రజాసేవయే పరమార్థంగా ముందు కు సాగుతూ ఉచిత కోచింగ్ లు ఇస్తున్న విద్యాభిమాని అని కొనియాడారు,ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచే..కందాల దేవుడు అన్నారు,.. మచ్చలేని మహోన్నత మానవతా మూర్తిప్రజా సేవకు పరితపించే స్వచ్ఛమైన నిగర్వి ,చరిత్రలో ఇతని లాంటి మంచి దొరకటం అరుదు అన్నారు, సేవ చేయడమే తెలిసిన నిజమైన సేవకుడు కందాలకే సాధ్యమని తెలిపారు, ఏ ఫలితం ఆశించని ఉపేంద్రన్న ..ఎల్లప్పుడూ ప్రజల సే





నమ్ముకుంటున్నారన్నారు, ప్రజాస్వామ్యంలో నిత్యం యుద్ధము చేసే సేనాని ఉపేంద్ర అన్న అన్నారు,అన్యాయాన్ని అక్రమార్జన ఎదిరించే ధీరోదాత్తుడు మన ఎమ్మెల్యే సారు,సింహంలా నడిచొచ్చి మనోధైర్యం గా నిలబడే సింహం అన్నారు,కష్టాన్ని చూసి కన్నీరు కార్చే సహృదయుడు..దాన కర్ణుడు అన్నారు, కళ్ళలో కనిపిస్తుంది మానవత్వం పరిమళంకుల మతాలు లేని సమానత్వం సౌందర్యం మల్లె పువ్వు లాంటి మనసు ఉన్న మన కందాలన్నారు,ఎంతని వర్ణించను వ్యక్తిత్వం మహోన్నత శిఖరం, పేద వాళ్ళని ఆదుకోవడం అతని తత్త్వము , అలాంటి ప్రజా సేవకుడు నీ రానున్న ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజారిటీ గెలిపించి మరిన్ని సేవలు పొందాలని ఓటర్ మహాశయులకు బి ఆర్ ఎస్ మండల నేత నెల్లూరి వీరభద్రం పిలుపునిచ్చారు.

## పాలేరు ప్రజా ఆశీర్వాదసభకు విచ్చేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు.. : ఎమ్మెల్యే కందాళ



**కూసుమంచి, అక్టోబర్ 28 (మనం న్యూస్):** పాలేరు ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేసిన ప్రజలందరికీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు, ఎండను సైతం లెక్కచేయ కుండా విజయవంతం చేసిన పార్టీ ప్రజా ప్రతినిధులు,నేతలు ,కార్యకర్తలు,అభిమానులు ప్రతి ఒక్కరికి పేరు పేరునా తన యొక్క ధన్యవాదాలు... తెలిపారు.రానున్న ఎన్నికల్లో కారు గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి,నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధాకరం బాధిత కుటుంబాలకు నేను తోడుగా అండగా ఉంటా అని ఎమ్మెల్యే కందాళ వారికి హామీ ఇచ్చారు.మీ కందాళ ఉపేందర్ రెడ్డిపాలేరు ఎమ్మెల్యే ,పాలేరు ప్రజలను కాపాడుకుంటూ ఉంటాడని ఎవరు సందేహించాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్ పై వేటు

..డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**బోనకల్, అక్టోబర్ 28(మనం న్యూస్):** బోనకల్ మండలం గోవిందాపురంలో జరిగిన సంఘటనలు దురదృష్టకరమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అంతర్గత సమస్యలను పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు ఆపాదించడం సరికాదన్నారు. గతంలోనే ఇరువర్గాలను సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పిలిచి మాట్లాడారని అన్నారు. పార్టీ క్రమశిక్షణ చర్యల నిమిత్తం నియోజకవర్గ ఉపాధ్యక్షున్ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటువంటి దురదృష్టకర సంఘటనలు జరగడానికి స్థానిక పోలీస్ శాఖ వారి నిర్లక్ష్యమే కారణమని ప్రజలంటున్నారని తెలిపారు. గోవిందాపురం గ్రామంలో శాంతిభద్రత పరిరక్షణలో బోనకల్ ఎస్ఐ విఫలమయ్యారని తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గతంలోనే ఇరువర్గాలను పిలిచి మాట్లాడినప్పటికీ ఈ విధమైన ఘటనలు జరగడం దురదృష్టకరమని వెల్లడించారు.

## నాగేశ్వరరావుకు నివాళులర్పించిన జడ్పీ చైర్మన్, సిపిఎం నాయకులు



**బోనకల్ ,అక్టోబర్ 28 (మనం న్యూస్ ):** బోనకల్ మండలం, గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఈనెల 26వ తారీకు సిపిఎం కాంగ్రెస్ వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన సిపిఎం కార్యకర్త యర్రబోయిన నాగేశ్వరరావు అంతిమయాత్రలో ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు పాల్గొని నివాళులర్పించారు.

# గిరిజనులపై మావోయిస్టు పార్టీ దాడులు హేయమైన చర్య

## ఆవును కోల్పోయిన గిరిజనుడిని పరామర్శించిన ఎస్పీ

**చర్ల, అక్టోబర్ 28(మనం న్యూస్):** తెలంగాణ–చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు గ్రామాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు మీటింగుల పేరుతో బెదిరిస్తూ,వారి వద్ద నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. మావోయిస్టుల వలన నష్టపోయిన గిరిజనుడిని శుక్రవారం జిల్లా ఎస్పీ వినీత్ జి, ఏ ఎస్ పి పరితోష్ పంకజ్, ఓ, ఎస్, డి సాయి మనోహర్ లు పూసుగుప్ప గ్రామం వెళ్లి స్వయంగా పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు పార్టీ నిర్వహించే మీటింగులకు హాజరు కాకపోతే ఆదీవాసిలపై దాడులకు పాల్పడుతూ,వారిని హింసించే చర్యలకు పాల్పడటం అమానుషమని అన్నారు.నిషేధిత మావోయిస్టు పార్టీ పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడటమే కాకుండా అడవినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదీవాసిలపై కూడా దాడులు చేస్తున్నారని తెలిపారు.రాంపురం–పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నిత్యం గిరిజనులు సంచరించే ప్రదేశాలలో ప్రెజర్ మైన్స్ ను అమర్చడం ద్వారా ఒక గిరిజనుడికి చెందిన గర్భస్థ ఆవు ప్రాణాలను కోల్పోవడం జరిగింది.ఆదివాసి ప్రజలకు అండగా ఉంటామని చెబుతూ వారిపైనే దాడులు చేస్తున్న మావోయిస్టు పార్టీ చర్యల పట్ల ఆదీవాసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.జల్,జంగిల్,జమీన్ కోసం ఆదీవాసి ప్రజల తరపున పోరాడుతున్నామని మాయమాటలు చెబుతూ తమ స్వప్రయోజనాల కోసం ఆదీవాసిలపైనే దాడులు చేస్తున్న



మావోయిస్టులను తమ గ్రామాల్లోకి రానివ్వకుండా బహిష్కరించాలని ఆదీవాసి ప్రజలకు ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చర్ల సీఐ బి,రాజగోపాల్ సీఐ రాజు వర్మ, ఎస్సై లు టి,వి,ఆర్ సూరి, వెంకటప్పయ్య, పూసుగుప్ప సర్పంచ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిద్దాం

.. దేశానికి ఆదర్శప్రాయంగా నిలుద్దాం
..రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ ఎన్ వెంకటేశ్వర రావు

**మణుగూరు, అక్టోబర్ 28 (మనం న్యూస్)** : రక్షణతో కూడిన ఉత్పత్తికై ప్రభుత్వ–ప్రైవేటు సంస్థలకు ఆదర్శము గా నిలుద్దాం అని దానికి అనుగుణం గా సింగరేణి సంస్థ ఉద్యోగులు కూడా పాటుపడాలని తెలిపారు.ఇప్పటికే మణుగూరు ఓసి లో ఆదిశగా అడుగులు పడుతున్నాయని రక్షణ తనిఖీ బృందం కన్వీనర్ ఎన్ వెంకటేశ్వర రావు (జిఎం ఎడ్యుకేషన్) అన్నారు, సింగరేణి 54వ రక్షణ పక్షోత్సవాలు (ఈనెల 26వ తేదీ నుండి నవంబర్ 9వ తేదీ వరకు) సింగరేణి వ్యాప్తంగా నిర్వహించు కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం రక్షణ తనిఖీ బృందం మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఉద్యోగులు అనగా కార్మికులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఇది నా సంస్థ అనే నిబద్ధతతో పనిచేస్తారని ఈ సందర్భంగా ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఎంత గొప్పగా ఉత్పత్తి లక్ష్యాలు సాధించినప్పటికీ ఓచిన్న ప్రమాదం అందరిని అభాసుపాలు చేస్తుందని విషయాన్ని కూడా గుర్తుతెరిగి ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని ఆయన కోరారు, ఏరియా జిఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ పచ్చనితోరణలతో ఒక పండగ వాతావరణం లో ఈ రక్షణ పక్షోత్సవాలను చాలా ఉత్సాహంతో ఈ మణుగూరు ఓ సి ఉద్యోగులు జరుపుకోవడం చాలా ఆనందంగా వుందని తెలిపారు. మణుగూరు ఓ సి లో అనేక సార్లు ప్లాంటేషన్ కార్యక్రమాల్ని నిర్వహిస్తూ పర్యావరణాన్ని కాపాడే విధంగా ఉద్యోగులందరు కూడా ముందుంటారని తెలిపారు. అంతేకాకుండా మణుగూరు ఓసి ఉద్యోగులు నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించడమే కాకుండా సామాజిక సేవలో కూడా ఇతర ఏరియాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడారు.అనంతరం 53వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో ఫస్ట్ ఏరియా 1 లో మణుగూరు ఓ సి కి వచ్చిన మొదటి బహుమతి కప్పు మరియు సర్టిఫికెట్ ను మణుగూరు ఓ సి ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ మరియు ఇతర ఉద్యోగులకు జనరల్ మేనేజర్, కన్వీనర్ మరియు ఇతర అతిథుల చేతుల మీదగా అందచేశారు. ఈ సందర్భంగా మణుగూరు ఏరియా సింగరేణి కార్మిక కళాకారుల బృందం ఎన్ డి నాసర్ పాషా సార్ధ్యం లో ప్రదర్శించిన 'నా రక్షణ నా బాధ్యత' అనే రక్షణ సందేశాత్మక నాటిక రక్షణ తనిఖీ బృందం తోపాటు అధికారులు ,కార్మికులు ఆద్యంతం ఎంతో ఆసక్తిగా తిలకించారు, వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించకపోతే జరిగే వాస్తవ ప్రమాద సంఘటన నేపథ్యంలో ప్రదర్శించిన ఈ నాటికలో కళాకారులందరూ తమ తమ పాత్రలలో అద్భుతంగా నటించి సభికులను మెప్పించారు, నాటిక తిలకించిన అధికారుల ప్రశంసలు అందుకోవటంతో పాటు




నాటికలో నటించిన కళాకారులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఎంతగానో అభినందించారు . అనంతరం మణుగూరు ఓ సి లో ఆక్సిడెంట్ ఫ్రీ ఉద్యోగిగ పువ్వడా రాజేశ్వర్ రావు కి బహుమతి అందచేశారు మరియు రక్షణ చర్యలు పాటించటంలో ముందు వుండే కిషన్ రాం(ఎన్విరాన్మెంట్ ఆఫీసర్), కె .ఉపేందర్(సూపర్ వైసర్), స్వరూప(మహిళా మాజ్దూర్) కు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో రక్షణ తనిఖీ బృందం సభ్యులు ఎన్ వెంకటేశ్వర రావు, జిఎం (ఎడ్యుకేషన్)( కన్వీనర్), రాజమల్లు ,డిజిఎమ్ (ఎస్ టి పి పి) బి శంకర్ రావు(డి జి ఎం (ఈ అండ్ ఎం)) , బాలాజీ నాయుడు, డి జి ఎం(సర్వే), టి. పోషమల్లు (అసిస్టెంట్ మేనేజర్, పర్యావరణం కార్పొరేట్), సుదర్శన్ (హెచ్ ఓ యం, వర్క్ మెన్ ఇన్స్ట్రక్టర్ ఇన్ మైనింగ్), ఏ సదానందం( వర్క్ మెన్ ఇన్స్ట్రక్టర్ మెకానికల్), కృష్ణ మోహన్ (వర్క్ మెన్ ఇన్స్ట్రక్టర్ ఎలక్ట్రికల్) మరియు అధికారులు ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జెవి రమణ, ఏరియా ఇంజనీర్ ఎం నర్సిరెడ్డి, మణుగూరు ఓసి ప్రాజెక్ట్ ఇంజనీర్ బి. రవీందర్, మణుగూరు ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ బి రాజేశ్వర్ రావు, రక్షణ అధికారి భాస్కర్ రావు,డి వై పి ఎం పి బి అవినాష్, అడిషనల్ మేనేజర్ నవీన్, బ్లాస్టింగ్ ఇంచార్జి అనిల్, షిఫ్ట్ ఇంచార్జి సదయ్య, ఇంజనీర్లు సురేష్, ఫాల్గుణ చారి, పవన్ కుమార్,సీనియర్ సర్వే ఆఫీసర్ రాజమౌళి, పిఏ ఎన్ వి రావు,కార్మిక సంఘాల నాయకులు ఇంతియాజ్ పాషా, సాయి ప్రకాష్ చారి, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు ,పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇల్లందు నుండి మేడారానికి బస్ సర్వీస్

...ఆదివారం నుండి ప్రారంభం

**ఇల్లందు, అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఇల్లందు డిపో నుండి మేడారం కు ప్రతి ఆదివారం ఉదయం 5:30 గంటలకు సర్వీసుప్రారంభిస్తున్నామని ఇల్లందు ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు ఇల్లందు డిపో ఇంచార్జ్ బి సంజీవరాణి, ఇల్లందు ఆర్టీసీ డిపో సూపర్డెంట్ ఆఫ్ మెకానికల్ గ్యారేజ్ ఇన్చార్జి వెంకటనారాయణ శనివారం ఒక ప్రకటనలో తలెఇపారు. ఈ సర్వీసు కాచనపల్లి, గుండాల ,పస్రా మీదుగా మేడారం ఉదయం 09:30 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. తిరిగి సాయంత్రం 04:00 తిరుగు ప్రయాణమై ఇల్లందు కు రాత్రి 08:00 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఇల్లందు పట్టణ, గ్రామీణ, పరిసర ప్రాంత సమ్మక్క సారక్క భక్తులు, ప్రజలు, వినియోగించుకోగలరని వారు కోరారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి అధిక సొమ్ము ఖర్చు చేసుకోకుండా ఆర్టీసీ సౌకర్యాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ చార్జీలు కూడా అతి తక్కువగా ఉన్నాయని వివరించారు. ప్రయాణ చార్జి పెద్దలకు రూ.. 160.00 పిల్లలకు




90.00 అని వారు తెలిపారు. ఈ సదవకాశాన్ని సమ్మక్క సారక్క భక్తులు వినియోగించుకోవాలని కోరారు....

## బిఆర్ఎస్ పార్టీతోనే మా ప్రయాణం



**భద్రాచలం, అక్టోబర్ 28( మనం న్యూస్) :** వెంకటాపురం మండలం లో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ లో చేరిన సర్పంచ్ లు అందరూ తిరిగి గంప రాంబాబు ,గూడపాటి శ్రీనివాస్ , దామోదర్ నేతృత్వంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు,మానే రామకృష్ణ సమక్షం లో సొంత గూటికి చేరారు. చేరిన వారిలో బెస్త గూడెం సర్పంచ్ చిదేం లాలిబాబు, మురవాని గూడెం సర్పంచ్ మడకం సారయ్య ,దాచపల్లి సర్పంచ్ సర్లం సమ్మయ్య వారితోపాటు బట్టా ఏడుకొండలు బొల్లి దేవుడు,రామతెంకి జానికిరావు ,బట్టా మోహనరావు మరియు వారి అనుచర వర్గం తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ పార్టీ మీద నమ్మకం ,గౌరవం తో తిరిగి సొంత గూటికి చేరిన అందరికీ ధన్యవాదములు తెలపటం జరిగినది. పార్టీ హ్యాట్రిక్ అధికారం లో కి వస్తున్న తరుణం లో భద్రాచలం నియోజక వర్గం లో మనం కూడా భాగస్వామ్యులు కావాలి అనే ఉద్దేశం తో కష్టపడి చేస్తున్న గంప రాంబాబు,గూడపాటి శ్రీనివాస్, దర్శ దామోదర్, లకు ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త కష్ట పడి పనిచేయాలి అని, వారి కష్టానికి ఫలితం నేను గెలిచి న తరువాత మీ అందరీ రుణం తీర్చుకునే క్రమంలో అభివృద్ధి చేసుకుందాం గులాబీ దళపతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలో భద్రాచలం డివిజన్ ను పూర్తి స్తాయి లో అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ నియోజక వర్గ ఇంచార్జీ మానే రామకృష్ణ, జిల్లా నాయకులు గూడపాటి శ్రీనివాస్ , వెంకటాపురం మండలం అధ్యక్షులు గంపా రాంబాబు, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి దర్శ దామోదర్, భద్రాచలం మండల అధ్యక్షులు తిరుపతి రావు,రమాకాంత్ , నక్కా ప్రసాద్,రమేష్ గౌడ్,బొలిసెట్టి రంగారావు ,తాండ్ర నరసింహారావు ,రాజీవ్ బండారు సుధాకర్,దారపునే రాంబాబు ,బద్ది ప్రశాంత్ తదితర నాయకులు కార్యకర్త లు పాల్గొన్నారు.

## ఘనంగా శబరి స్మ ృతి యాత్ర

### అలరించిన గిరిజన నృత్యాలు



**భద్రాచలం, అక్టోబర్ 28( మనం న్యూస్):** అశ్వయుజ శుద్ధ పూర్ణిమ పురస్కరి ంచుకొని భద్రాచలం శ్రీసీతా రామ చంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం శబరి స్మ ృతి యాత్ర అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయమే స్వామి వారికి ప్రత్యేక పూజలు అనంతరం శ్రీరామ భక్తురాలు శబరి చిత్ర పటంతో గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది గిరిజనులు పాల్గొని చేసిన నృత్యాలు భక్తులను అలరించాయు. గిరిజనులు ఆధ్వర్యంలో శబరికి ఫలాలతో, పుష్పలతో అర్చన జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఈ ఓ రమాదేవి ఆలయ సిబ్బంది, ముర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నుండి అలెం కోటి బహిష్కరణ

**మణుగూరు, అక్టోబర్ 27 (మనం న్యూస్) :** బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఇన్చార్జి అలెం కోటి గత కొంతకాలంగా పార్టీ విధివిధానాలకు, నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కారణంగా పార్టీ నుండి బహిష్కరిస్తున్నామని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా క్రమ శిక్షణ కమిటీ తెలిపింది. అలెం కోటి ని గత కొంతకాలంగా బి.యస్పి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తూ కార్యకర్తల్లో ఒక గందరగోళం సృష్టిస్తున్నారని, ఆయన పనితీరు అభ్యంతరకరంగా ఉన్న కారణంగాపార్టీ ప్రాథమిక సభ్యత్వం, పినపాక నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు నుండి తొలగిస్తున్నామని తెలిపింది. అలెం కోటి ఏ కార్యక్రమాలు చేపట్టినా పార్టీకి సంబంధం లేదని తెలిపారు.

23

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

– భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ డాక్టర్.వినీత్ జి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 28 (మనంప్రతినిధి):** పోలీస్ అమరవీరుల సంస్కరణ కార్యక్రమాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు . కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి ప్రాభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సేవ చేయడం గర్వకారణం అని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయడంలో భాగంగానే పోలీస్ అమరవీరుల దినోత్సవం అక్టోబర్ 21 నుండి సైకిల్ ర్యాలీలు,రక్తదాన శిబిరాలు, వ్యాసరచన పోటీలు,ఫోటోగ్రఫీ పోటీలు,ఆన్లైన్ ఓపెన్ హౌస్ లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఆన్లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని సుమారుగా 120 ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ,విద్యార్థులకు ప్రస్తుతం పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న ఆయుధాలు,బాంబు స్క్వాడ్ సామాగ్రీ గురించి వివరించడంతో పాటు జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ జాగిలాల పనితీరును కూడా వారికి ఆన్లైన్ ద్వారా వివరించడం జరిగింది.పోలీస్ అమరవీరుల త్యాగాలను భావిభారత పౌరులైన విద్యార్థులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఐ ,రిసెప్షన్,స్టేషన్ రైటర్,బ్లూ కోలట్స్ పనితీరు, పోలీస్ వాహనాల వినియోగం గురించి పోలీస్ స్టేషన్లోని అన్ని విభాగాల గురించి వివరించారు. జిల్లా ప్రజలను,యువతీ యువకులను,విద్యార్థులను భాగస్వాములుగా చేస్తూ



ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్న పోలీసు అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం త్రీ టౌన్ సిఐ మురళి,1టౌన్ సిఐ కరుణాకర్,అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆర్ఐ నాగేశ్వరరావు,ఐటి కోర్ ఇంచార్జి సిఐ సతీష్,ట్రాఫిక్ ఎస్సై నరేష్ మరియు ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తానా ఫౌండేషన్ వారి సేవలు అనిర్వచనీయం

ఎంఈఓ శ్రీ వై ప్రభాకర్

**మధిర, అక్టోబర్ 28(మనం న్యూస్):** మధిరమండలంలోని మాటూరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల అవసరార్థం తానా ఫౌండేషన్ వారి సౌజన్యంతో నిర్మించిన నీటి శుద్ధి కేంద్రాన్ని సామినేని ఫౌండేషన్ అధ్యక్షులు సామినేని రవి, నాగేశ్వరరావు చేతుల మీదుగా శనివారం ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ మాట్లాడుతూ తానా ఫౌండేషన్ ద్వారా నిరుపేద ప్రతిభా విద్యార్థులకు సైకిల్స్, లాప్టాప్ లు, స్కూల్ బ్యాగ్స్, ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్స్ అందిస్తూ నిరంతరం వారికి ప్రోత్సాహాన్ని అందించడమే కాకుండా దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందిస్తూ అందరి మన్నన లు అందుకుంటున్న తానా ఫౌండేషన్ వారి సేవలు నిరంతరం కొనసాగాలని కోరారు.అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు సామినేని రవి మాట్లాడుతూ ప్రతిభా విద్యార్థులకు మా ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తామని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో చక్కని విద్యను నేర్చుకుంటారని, అన్ని రంగాల్లో ప్రతిభ సాధిస్తారని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ ఫ్లోరైడ్ వాటర్ త్రాగలేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు మాటూరు పేట ప్రధానోపాధ్యాయులు ఇబ్రహీం లు తానా ఫౌండేషన్ వారి దృష్టికి తీసుకొని వెళ్లగానే వెంటనే స్పందించి నీటి శుద్ధి కేంద్రాన్ని మంజూరు చేసి




నిర్మాణం పూర్తి చేసి పాఠశాలకు అందించడంతో ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యకు చక్కని పరిష్కారం చూపినట్లు అయిందని తెలుపుతూ తానా ఫౌండేషన్ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తానా ఫౌండేషన్ నిర్వాహకులు యార్లగడ్డ శశాంక్, అంకం ప్రవీణ్ లతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు

**మధిర, అక్టోబర్ 28(మనం న్యూస్):** ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మధిర నియోజకవర్గ వ్యాప్తంగా జిల్లా నాయకులు డా.కోట రాంబాబు మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మొదటిగా ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. డా.కోట రాంబాబు కేకు కట్ చేసి శ్రీనన్న అభిమానులకు నాయకులు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య తో కలిసి కేకు కట్ చేసి శ్రీనన్న కు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కె.వి.ఆర్ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంను ప్రారంభించారు. పెద్ద ఎత్తున మధిర, ఎర్రుపాలెం మండలాల శ్రీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు. ఆర్కే ఫౌండేషన్ నందు అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బోనకల్ మండల కేంద్రములో పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా.కోట రాంబాబు కేకు కట్ చేసి అభిమానులకు, నాయకులకు స్వీట్స్ తినిపించి శ్రీనన్న కు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ముదిగొండ మండలం కేంద్రంలో పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా.కోట రాంబాబు కేకు కట్ చేసి అభిమానులకు, నాయకులకు స్వీట్స్ తినిపించి పొంగులేటి శ్రీనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో ఎర్రుపాలెం, మధిర, బోనకల్, ముదిగొండ మండల శ్రీనన్న అభిమాన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, వివిధ హోదాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 31వ తేదీ వరకు ఓటు నమోదు చేసుకోవాలి

–జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 28 (మనం ప్రతినిధి):** నెల రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఓటు హక్కు నమోదుపై జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నామని చెప్పారు. 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటు నమోదుకు అర్హుడేనని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఈ నెల 31లోపు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 31 తరువాత నమోదుకు అవకాశం ఉండదని తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు.ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లు మొదలైతే నూతన ఓటు దరఖాస్తుకు అవకాశం ఉండదని, వచ్చే నెల మొదటి వారంలో అభ్యర్థుల నామినేషన్లు మొదలవుతుండటంతో ఈ నెల 31నే నూతన ఓటర్లు తమ ఓటు నుమోదు చేసుకునేందుకు చివరి తేదీగా ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు చెప్పారు. విద్య, ఉద్యోగ రీత్యా పుట్టిన ఊరుకు దూరంగా ఉంటున్న వ్యక్తులు ఆన్లైన్ విధానంలో నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవచ్చునని చెప్పారు. ఉచిత డయల్ నంబర్ 1950కు ఫోన్చేసినా సమాచారం ఇస్తామని, ఓటర్ల జాబితాలో పేరు లేకపోయినా, పేరులో దోషాలు ఉన్నా ఈ లోపే సరిచేసుకోవాలని తెలిపారు.ఎన్నికల సంగం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా ప్రాధాన్యత కలిగినదని, అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటరుగా నమోదు కావాలని చెప్పారు.నూతన ఓటర్లు ఓటు హక్కు పొందడానికి నమోదుకు ఈ నెల 31 చివరి తేదీ అని, తర్వాత అవకాశం ఉండదని, అర్హులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు..

### రోగులకు పండ్లు పంపిణీ..



**కరకగూడెం, అక్టోబర్ 28 (మనం న్యూస్):** కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్ మండల నాయకులు ఎర్ర సురేష్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు వారికి శుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో చిరుమళ్ళ ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, పినపాక నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు చంద నాగేశ్వరరావు, షేక్ రఫీ, మండల యువజన అధ్యక్షులు కునసోత్ సాగర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాని బుడుగుల మధు, మండల నాయకులు జలగం కృష్ణ, కోరగట్ల విశ్వనాథం, గొగ్గలి రవి, పడిగా అశోక్, ఈసం హరినాథ్, చెర్ప మల్లయ్య, బరపటి వెంకన్న, భూక్య రాందాస్, కరకపల్లి నాగేశ్వరావు, దంచనాల రాజేంద్రప్రసాద్, సయ్యద్ ఉమర్, కొంచెం వినోద్, కొర గట్ల నరేందర్, వట్టం చుక్కయ్య, మోడేపు సాంబయ్య, రామడుగుల నాగేష్ కండే ధనుంజయ్, దడిగాల నవీన్, కార్యకర్తలు అభిమానులు

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**కారేపల్లి, అక్టోబర్ 28 (మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో ఘనంగా జరిపారు. పొంగులేటి ప్రధాన అనుచరుడు నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో వారి స్వగృహంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.జై పొంగులేటి.. జై జై పొంగులేటి అంటూ కార్యకర్తల నినాదాల మధ్య స్థానిక సర్పంచ్ ఆదేర్ల స్రవంతి, ఎంపీటీసీ ఈశ్వరి నందరాజ్ కేకును కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజల మనిషిగా గుర్తింపబడి, నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పాటుపడే పొంగులేటి శీనన్న నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ప్రజాక్షేత్రంలో నిరంతరం పర్యటిస్తూ, వారి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజల ఆశీర్వాదం ఎప్పటికీ ఉంటుందని, పొంగులేటి గెలిపే మాధ్యేయమన్నారు. ప్రజా ఆశీర్వాదంతో రాజకీయాలలో ఉన్నత స్థితికి చేరాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఇమ్మడి రమాదేవి, గుగులోతు శ్రీను నాయక్, మల్లెల నాగేశ్వరరావు, మజీద్ పాష, జర్పుల ధోని, ఆదేర్ల ఉపేందర్, జక్కుల కుమార్, మల్లేష్ యాదవ్, సైదులు, కబీర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

**ఏన్కూరు :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏన్కూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో ఈ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తి వెంకటేశ్వర్లు, భూక్య సక్రు నాయక్, గిద్దగిరి సత్యనారాయణ, నల్లమల శివకుమార్, ఆది బన్ను, పూర్ణకంటి మైసారావు, సీహెచ్.సీతారాములు, డాక్టర్ నరేష్, ఇళ్ల కృష్ణయ్య, నరేష్ జాదవ్,, తంబళ్ల జానయ్య, పంతగాని ప్రసాద్, డాక్టర్ గణేష్, యోహాన్, అడపా అవినాష్, నరసింహారావు, ఇంజం శీను, రవి, గూగులోతు బాలు, బి. బాలకృష్ణ, చంటి, తూము నరసింహారావు, అభిమానులు పాల్గొన్నారు.

**కల్లూరు టౌన్ :**మాజీ ఎంపీ,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బర్త్ డే సందర్భంగా శనివారం కల్లూరు పట్టణ పరిధిలో పొంగులేటి ముఖ్య అనుచరుడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కాటెపల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనయుడు పొంగులేటి హర్ష సాయి పాల్గొని పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి,అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మువ్వ విజయ్ బాబు,కొండూరు సుధాకర్ సంభానిచంద్రశేకర్ ,తుమ్మల నాగేశ్వరరావు,మానవతా రాయ్ ల







అనుచరులు మరియు కాంగ్రెస్ నాయకులు యాస వెంకటేశ్వర రావు,అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మట్టూరు జనార్దన్,సర్పంచ్ మోహన్ నాయక్,మోటమర్రి ప్రభాకర్ ,దారా రామారావు,పొట్రు సత్యం, చిత్తలూరు నరేష్,జిల్లెళ్ళ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

**కారేపల్లిరూరల్, అక్టోబర్28 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని జిల్లా మైనారిటీ నాయకులు ఎస్.కె గౌసుద్దీన్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పంచాయితీలో శనివారం 5 వ వార్డు 10 వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ముస్లిం నాయకులు మహిళలు అందరూ కలిసి ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇదోదికంగా సహకారం అందిస్తూ పనిచేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పథకాలను అమలు చేస్తూ లక్షలాది కుటుంబాలకు సహకారం అందిస్తుందన్నారు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మదన్ లాల్ ను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రతి ఓటర్ను కోరారు నేడు జరుగుతున్న అభివృద్ధి ఎక్కడ లేదని తెలిపారు. స్థానిక బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు నాయకులు అందరూ కలసి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జడల వసంత, రవీందర్, ఆదెర్ల రామారావు, సోమందల నాగరాజు, షేక్ సద్దాం, ఫిరోజ్, మున్వర్,



అబ్దుల్ వాహెబ్, సద్దాం, హుస్సేన్, సల్మాన్, సిరాజ్, వీరస్వామి, జడల వెంకటేశ్వర్లు, బట్టు కళ్యాణ్, సోమందల వెంకటేశ్వర్లు, యాకూబ్ పాషా, కోడిదల కృష్ణ, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

## జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్

**కల్లూరు అక్టోబర్ 28 (మనం న్యూస్)**:నవంబర్ ఒకటో తారీఖున జరగబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ కోరారు. శనివారం చిన్నకోరుకొండి గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ నామ రాధమ్మ తో కలిసి సంయుక్తంగా గ్రామపంచాయతీలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశాలు సూచించారు.నవంబర్ ఒకటో తారీఖున కల్లూరులో జరగబోయే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ మార్తమ్మ, బీఆర్ఎస్ నాయకులు నామ వెంకటేశ్వర్లు,



తోట కనకారావు, రెడ్డి తిరుపతిరావు, రెడ్డి కృష్ణారావు, షేక్ ఖాదర్, నరసింహారావు, మైసమ్మ, సుదర్శన్, కళ్యాణపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ కేటీపీయస్ కోల్ ప్లాంట్ లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**పాల్వంచ, అక్టోబర్ 28 (మనం న్యూస్):** పాల్వంచ కేటీపీయస్ కోల్ ప్లాంట్ లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సహపంక్తి భోజనాల్లో సుమారు మూడు వేల మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని సీఈ, ఏడవ దశ, కోల్ ప్లాంట్ పాలకుర్తి వెంకటేశ్వర్ రావు తెలియచేసారు. అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐదు,ఆరు దశల సీఈ మేక ప్రభాకర్ రావు,ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సీఈ శ్రీనివాస బాబు,యస్.ఈ లు గడ్డం శ్రీనివాసరావు,గుర్రం రాజ్ కుమార్, యం శ్రీనివాసరావు,యూ నాగరాజు,జీవి ధర్మరాజు, క్రుష్ణ,మోక్షవీర్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు,కమిటి సభ్యులు, డీఈ లు హరిలాల్, సీహెచ్ శ్రీనివాసరావు,యం బలరాం, యన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తు కార్యచరణ పై త్వరలో నిర్ణయం ఉంటుంది.....

## రామసహాయం మాధవిరెడ్డి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28(మనం న్యూస్):** త్వరలోనే భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం ఉంటుందని రామసహాయం మాధవిరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో ని పాలేరు బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాలేరు నియోజవర్గంలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా కందాల ఉపేందర్ రెడ్డి గెలిచి మూడు నెలలో టిఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు పార్టీకి అండగా ఉన్నామన్నారు. నాలుగున్నర సంవత్సరాలనుండి పాలేరు నియోజకవర్గంలోని ప్రతి ఊరిలో ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు, మేనిఫెస్టోను నియోజకవర్గంలోనే ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించామనానరు. ఇంత చేసినా కూడా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీలోకి కొత్తగా వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కేటాయించడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నాలుగు సంవత్సరాలుగా కష్టపడ్డ వారి పరిస్థితి ఏంటి అని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాల నుంచి రాయల నాగేశ్వరరావు, మాధవి రెడ్డి మాత్రమే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని, ఇక్కడ టికెట్ విషయం వస్తే మా ఇద్దరి మధ్యలో పోటీ ఉండొచ్చని అనుకున్నారని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం మా కుటుంబం ఎంతో త్యాగం చేసిందని అన్నారు. మా మామ భుజంగం రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో త్యాగం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో మా కుటుంబానికి చరిత్ర ఉన్నదని, పాలేరు లోకల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారుపల్లి శ్రీనివాస్, నిరుడు లజరస్ గూగులోత్, వీరన్న ఉల్లోజు తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**ఏన్కూరు, అక్టోబర్ 28(మనం న్యూస్):** శ్రీరాముని దివ్య చరితను జగతికి అందించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని శనివారం మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఏన్కూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అరటి పండ్లు పంచిపెట్టారు. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, మొరబోయిన కృష్ణ, రెంటపల్లి నారాయణ, వజినేపల్లి దర్గయ్య, ఏర్పుల భిక్షం, లక్ష్మినరసయ్య, నల్లబోతుల సత్యం, లక్ష్మణ్, ఖాసిం, జాఫర్ మియా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం పొంగులేటితోనే సాధ్యం

**– రోడ్లు, మౌలిక వసతులు కల్పించలేని ప్రస్తుత ప్రభుత్వం వద్దు**
**– కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**
**– ఉత్సాహంగా కొత్తూరు, ఎర్రగడ్డ తండాల్లో గడపగడపకు కాంగ్రెస్**
**– ప్రసాదన్నకు ఘన స్వాగతం పలికిన శ్రేణులు**





**కూసుమంచి, అక్టోబర్ 28(మనం న్యూస్):** రాజకీయ వివక్ష లేకుండా అన్ని గ్రామాల్లో అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన కాంగ్రెస్ పాలనలో పొంగులేటి శీనన్న ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. కూసుమంచి మండలంలోని కొత్తూరు, ఎర్రగడ్డ తండాలో శనివారం రాత్రి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టగా..కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహిళల కోలాట నృత్యాలు, టపాసుల మోతలతో సరికొత్త ఉత్సాహం నెలకొంది. జై పొంగులేటి, జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. అడుగడుగునా పూలు చల్లుతూ.. సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి.. ఇంటింటికీ వెళ్లి.. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను వివరించారు. ప్రజా సమస్యలను తెలుసుకొని .. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని ధైర్యం చెప్పారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, ఈ సర్కారుకు పట్టింపే లేదని విమర్శించారు. మౌలిక రంగాలన్నింటినీ కుదేలు చేస్తున్న నిరంకుశ పాలనకు వీడ్కోలు చెబుదామన్నారు. జనం నేత అయిన మీ పొంగులేటి శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించి పట్టం కట్టాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మంచి పాలనతో పాలేరు నియోజకవర్గ రూపు రేఖలను మారుస్తామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ వెంకటరమణ, నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, సైదిరెడ్డి, నీలకంఠం, సూర్యనారాయణ రెడ్డి, రామయ్య, భూపాల రెడ్డి, నారాయణ చారి, ఎర్రగడ్డ తండాలో నాయకులు మాలోతు రాములు, హరినాథ్ నాయక్, సీతారాములు, కిరణ్, రెడ్డి, రామ్మోహన్, హేమ్లా, రామోజీ, మంగ్యా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ వర్ధంతి వేడుకలు వారం రోజులు జరపండి

## తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య




**ఇల్లందు, అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఇల్లందు తుడుం దెబ్బ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కొత్త బస్టాండ్ ప్రాంగణంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ చేసి కొమరం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ అన్న కన్వీనర్ రమణ లక్ష్మయ్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొమరం భీమ్ జల్ జంగల్ జల్ జమీన్ అనే నినాదంతో ముందుకు సాగుతూ మా ఊళ్లో మా రాజ్యం 12 గ్రామాలలో రాజ్యాధికారం కావాలని నైజాం ప్రభుత్వంతో పోరాటం చేసిన యోధుడు కొమరం భీమ్ ఆదివాసి ద్రోహి ఇచ్చిన సమాచారంతో ఆశ్వీజ మాసం పౌర్ణమి రోజు నైజాం ప్రభుత్వం చేతిలో అతి దారుణంగా వీరా మరణం పొందాడని ఆవేదన వ్యక్తం చేశారు కొమరం భీం ఆశయాలతో ఏర్పడిన చూడందెబ్బ గత 26 సంవత్సరాలుగా కొమరం భీమ్ వర్ధంతి నిర్వహిస్తుందని కొమరం భీమ్ ఆశయాలను సాధించుకోవడానికి సిద్ధపడుతుందని వారు పేర్కొన్నారు ప్రస్తుత తరుణంలో ఆదివాసీల ఓట్లు వాడుకోవటం ఆదివాసీలతో జండాలు మోపియ్యటం చేస్తున్నారే తప్ప ఆదివాసీలకు ఎటువంటి సౌకర్యాలు కల్పించే విషయంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని కొందరు ఆదివాసీలలో ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా ఎదిగిన వారు స్వప్రయోజనాలే చూసుకుంటున్నారు తప్ప ఆదివాసీలకు నేటి వరకు వారి వల్ల ఉపయోగం ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో ఐదవ షెడ్యూల్ రక్షణ కోసం తుడుం దెబ్బ ఎస్టీ సంఘాల ఐక్యవేదికతో తుడుం దెబ్బ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వట్టం ఉపేందర్ వట్టం కన్నయ్య తుడుం దెబ్బ వివిధ శ్రేణి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం, అక్టోబర్ 28(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ 31వ డివిజన్ అసెంబ్లీ ఎన్నికల కార్యాలయాన్ని ఆపార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయకర్త గుండాల కృష్ణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో కొన్ని దశాబ్దాల గా జరగని అభివృద్ధి బి.ఆర్.ఎస్. పార్టీ అధికారం లోకి వచ్చాక జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా ఖమ్మం లో కూడా రాష్ట్ర మంత్రి,స్థానిక ఎం.ఎల్. ఎ.పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధి లో పరుగులు పెడుతుందని తెలిపారు.జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే బి.ఆర్.ఎస్.పార్టీ ఖమ్మం ఎం.ఎల్. ఎ.అభ్యర్థి అజయ్ కి ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని, తద్వారా రాష్ట్రంలో కేసిఆర్ కు బలం చేకూర్చాలని కోరారు.దీనికోసం ప్రతీ కార్యకర్త ప్రభుత్వం చేపట్టిన పనులు, ఎన్నికల మ్యానిఫెస్టో ను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఇంచార్జీ దండగల రాంబాబు, నాయకులు వేముల వీరయ్య, వల్లెపు వీరభద్రం, తొట్టె వెంకన్న, వెల్లంపల్లి సుబ్బారావు,మొగిలి వీరభద్రం, నాగరాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు....

# పూసుకుంట ప్రాంతంలో మెచ్చా ప్రచారం





**దమ్మపేట, అక్టోబర్ 28(మనం న్యూస్):** మండలంలోని పుసుకుంట పంచాయతీలో అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు .ప్రతి ఒకరితో ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు. అలాగే సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ~ప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే తమ గ్రామానికి అభివృద్ధి జరిగిందని...తప్పకుండా రానున్న ఎన్నికలో ఎది ఏమైనా ఓటు మాత్రం కారు గుర్తుకే వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,మండల ఆఖి పార్టీ అధ్యక్షులు దొడ్డకుల రాజేశ్వరరావు,క్షఖీఇ సోడెం మహాలక్ష్మి గంగరాజు,సర్పంచ్,బోలికొండ ప్రభాకర్,రాయల నాగేశ్వరరావు,దొడ్డ నాగేశ్వరరావు,బాల శ్రీను,యువ నాయకులు,తదితరులు ఉన్నారు.

# పిండిప్రోలులో పొంగులేటి జన్మదిన వేడుకలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28 (మనం న్యూస్ ):** మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బర్త్ డే వేడుకలు శనివారం పిండిప్రోలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పొంగులేటి ముఖ్య అనుచరుడు, కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ ఆధ్వర్యంలో పాల్గొని ఘనంగా పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ దొడ్డ నగేష్, తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు రావూరి యాకోబు రావు మాజీ ఉపసర్పంచ్ రావిండ్ల వెంకన్న చామకూరి మణెమ్మ రమేష్ రామిండ్ల సుధాకర్ ఆర్ లెనిన్ దొడ్డ గురవయ్య జాల కిరణ్ చామకూరి రమేష్ మేకల సత్యనారాయణ షేక్ జానీ పూజల సహదేవ చామకూరు శేఖర్ చావగాన్ని పరిపూర్ణ చామకూరి పద్మ రేఖ లలిత మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం, అభివృద్ధి

## పొంగులేటి హర్షరెడ్డి

## నేలకొండపల్లిలో విస్తృత పర్యటన



**నేలకొండపల్లి, అక్టోబర్ 28 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ తోనే పేదల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తనయుడు హర్షరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నేలకొండపల్లి, సదాశివపురం, అనాసాగరం గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని, పేదల బాధలు తీరే సమయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, కర్రీ నరసయ్య, తాటికొండ కృష్ణయ్య, ఎస్.కె మదార్, జోగుపర్తి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# 2వ డివిజన్ నుండి 15 వరకు సమన్వయకర్తగా పంతంగి



**ఖమ్మం, అక్టోబర్ 28(మనం న్యూస్):** ఖమ్మం ఖానాపురం హవేలీ 2 డివిజన్ నుండి 15 డివిజన్ వరకు సమన్వయకర్తగా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పంతంగి వెంకటేశ్వర్లు ను రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నియమించారు. ఖానాపురం హవేలీ 14 డివిజన్ల పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేస్తుంటారని తెలిపారు. పంతంగి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక

**మణుగూరు, అక్టోబర్ 28 (మనం న్యూస్) :** తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదికను ఏర్పాటు చేసుకొని తెలంగాణ ఉద్యమకారులు ఉద్యమం నాటి నుండి సంఘటన గుర్తు చేసుకుని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని ఉద్యమ పార్టీగా చెప్పుకొని అధికారంలోకి వచ్చిన పార్టీ ఉద్యమకారులను విస్మరించి ఇప్పుడు ఇతర పార్టీలు తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలను పెన్షన్ ఇస్తామని అదేవిధంగా ఉద్యమకారులను 25 సెంట్లు ఇంటి స్థలం ను ఇస్తామని వారి మేనిఫెస్టోలో చెప్పిన అధికార పార్టీ మాత్రం ఉద్యమకారుల ఊసే లేకుండా వారి మేనిఫెస్టోలో ఉద్యమకారులకు స్థానం లేకుండా చేసింది పార్టీ నీళ్ల నియామకాల కోసం ఉద్యమం లో పాల్గొని అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డామని కానీ ఈరోజు అంధకారంలో వచ్చిన పార్టీ ఈ విషయాలను మర్చిపోయింది కావున ఈరోజు సమావేశంలో మణుగూరు అశ్వాపురం బూర్గంపాడు ఉద్యమకారులు పాల్గొని అన్ని అంశాలపై ఉద్యమకారుల డిమాండ్లను అన్ని పార్టీలకు అందజేయడం జరుగుతుంది అని తెలియజేస్తూ తీర్మానలను పరిగణంలోకి ఆమోదించడమైనది



1. ఉద్యమకారుల ఇంటి స్థలంలో పాటు ఇంటి నిర్మాణం చేపట్టాలి 2. ఉద్యమకారుల పెన్షన్ ఇవ్వాలి 3. ఉద్యమకారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి 4. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి 5. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఇంటికి ఒక ఉద్యోగం తో పాటు ఆర్థిక సహాయం అందించాలి అదేవిధంగా త్వరలో మరొక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోజు సమావేశంలో రానున్న శాసనసభ ఎన్నికల్లో ఉద్యమకారుల తరఫున ఒక అభ్యర్థిని నిలబెట్టుటకు ఈరోజు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అని తెలియజేసే ఈరోజు ఈ సమావేశం తెలంగాణ ఉద్యమకారులు అక్కినపల్లి సైదులు జివి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశంలో అక్కినపల్లి సైదులు,జీవీ ,వలసాల వెంకటరామారావు, కనితి సామ్రాజ్యం కనితి, వెంకటేశ్వర్లు, ప్రభావతి ,నాగుల్ మీరా, జగ్గన్న, గాండ్ల సురేష్ ,గంట గాని శ్రీను, ఇజ్రాయిల్, లక్ష్మణ్ ,అశ్వాపురం మండల నాయకులు అక్కినపల్లి శ్రీను, బూర్గంపాడు మండల నాయకులు నల్లమోతు సురేష్, దుర్గారావు సుదర్శన్, ప్రసాద్,సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 30న జరిగే కురుక్షేత్రంలో రాక్షస పాలనకు ఆఖరి రోజు

..పాలేరులో కందాళ పోటీ కాదు .. నా పోరాటం కెసిఆర్ తోటే : పొంగులేటి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 28 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా అధికార పార్టీ బిఆర్ఎస్ ను గద్దె దించడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్టానం గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయించడంతో మొట్టమొదటిసారిగా పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా తన అభిమానులు శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి హాజరై నాయకులను కార్యకర్తలను ఎంత ఉత్సాహంగా పలకరించారు. మండలంలోని బీరోలు పైనంపల్లి గ్రామాల్లో కూసుమంచి మండలంలోని గైగొల్లపల్లి లోక్య తండా చేగమ్మ గ్రామాల్లో నాయకులతోపాటు పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న తెలంగాణ లో జరిగే కురుక్షేత్రంలో కేసీఆర్ రాక్షస పాలనకు ఆఖరి రోజు అవుతుందని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ మాయమాటలతో మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రజలు ఎంతో చైతన్యవంతంతో ఆలోచిస్తూ ఈసారి కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎంచుకోవాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు అని అన్నారు. డిసెంబర్ 3న ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వస్తాయని కేసీఆర్ ను ఫామ్ హౌస్ కి అంకితం చేస్తామని అన్నారు. పాలేరులో కందాళ ఉపేందర్ రెడ్డి నాకు పోటీ కాదని నేను పోరాడేది కేసీఆర్ ని గద్దె దించేందుకే అని పొంగులేటి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ రాయల నాగేశ్వరావు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి చెన్న కృష్ణారెడ్డి కొప్పుల అశోక్ జయ చంద్రారెడ్డి ఉన్నం రాజశేఖర్ ముదిరెడ్డి మోహన్ రెడ్డి నంద్యాల శ్యాంసుందర్ రెడ్డి మందడి ఇజ్రాయిల్ గుగ్గిళ్ళ అంబేద్కర్ లింగయ్య గుగులోత్ పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన బిఆర్ఎస్...

ఇంటింటికీ గులాబీ సైన్యం ప్రచారం.. బూత్ కమిటీలు నియమిస్తూ, జోరుగా ప్రచారం..

**కరకగూడెం, అక్టోబర్ 28 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలో బిఆర్ఎస్ శ్రేణులు ప్రచార జోరు పెంచారు. 16 గ్రామపంచాయతీలలో బూత్ కమిటీలను నియమిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ మూడోసారి గెలుపుకై మండల అధ్యక్షుడు ఎంపీపీ ఆధ్వర్యంలో విస్తృతంగా రేగ గెలుపుకై ప్రచారం చేస్తున్నారు. 27,28 బూతుకు సంబంధించిన గొల్లగూడెం గ్రామంలో ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే,పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోసం గులాబీ సైన్యం ఇంటింటికీ తిరుగుతూ...కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని,తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,కేసిఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలను ప్రజలను వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్,గ్రామ కమిటీ అధ్యక్షులు మలకం వెంకటేశ్వర్లు,మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్,రావుల శ్రీను,సుతారి



నాగేష్,ఇర్ప నాగేష్,గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుషేలుడు,చిట్టి సతీష్,లెలిన్,దిలీప్, గోగు,శ్రీను వెంకన్న పాల్గొన్నారు.

# సీపీఎం కార్యకర్త పై హత్యా సంఘటన చాలా బాధాకరం

## ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ



**ఎర్రుపాలెం, అక్టోబర్ 28 (మనం న్యూస్):** ఈ నెల 26వ తారీకు రాత్రి బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్ )లో జరిగిన సంఘటన లో సిపిఎం పార్టీ కార్యకర్త అయిన ఎర్రబోయిన నాగేశ్వరావు పై దాడి జరగటం హేహనీయమైన చర్యగా భావిస్తున్నాము అని ఈ చర్యకు పాల్పడినటువంటి వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని మరొకసారి ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని,అధికారులు కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి కాంగ్రెస్ పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.గ్రామంలో ఉన్న అంతర్గత సమస్యలను పార్టీకి స్థానిక ఎమ్మెల్యేకు ఆపాదించడం సరికాదు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహారావు, మండల సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, మధిర నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లి బోసు ఆకుల నాగేశ్వరావు మారపోగు జమలయ్య, ముక్కర సంజీవరెడ్డి, నంద్రు బాబురావు, మిద్దె నాగరాజు, రావూరి రాంబాబు, ముక్కర సందీప్ రెడ్డి, సున్నపు వెంకటేశ్వర్లు, తదిరులు నాయకులు పాల్గొన్నారు.

# సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాతా మధు

**కల్లూరు అక్టోబర్ 28 (మనం న్యూస్):** మండల కేంద్రంలోని నవంబర్ ఒకటవ తారీఖున జరగబోవు సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ తాత మధు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ స్థల పరిశీలన తదితర ఏర్పాట్ల అంశాలను పరిశీలించారు. స్థానిక నాయకులకు,ఏర్పాట్ల విషయంలో తగు సూచనలు చేశారు. సభకు



వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత మనదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, సొసైటీ చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి , డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, మండల కోఆప్షన్ షేక్ కమ్లి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, నాయకులు మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ, రాచమల్ల నాగేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప, చారుగుండ్ల కిరణ్, ఆలయ డైరెక్టర్ లు అజ్మీర జమలయ్య, భానోత్ బాలు, సోషల్ మీడియా అధ్యక్షులు సిహెచ్ కిరణ్, ఏనుగుల అంజి, నాయకులు మోర్తాల పిచ్చిరెడ్డి , గొల్లమందల రవికాంత్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

**మణుగూరు, అక్టోబర్ 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మణుగూరులోని పాయం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కో-చైర్మన్ పాలేరు నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి టపాసులు కాల్చి అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పినపాక నియోజకవర్గం అభ్యర్థి మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు,పాయం యువసేన సభ్యులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటే నయవంచన – బిఆర్ఎస్ అంటే ఒక నమ్మకం

## సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు : మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, అక్టోబర్28(మనం ప్రతినిధి):** ప్రజలలో కాంగ్రెస్ పార్టీ అంటే నయవంచన అని, బిఆర్ఎస్ పార్టీ అంటే ఒక నమ్మకమని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ జెడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేసిన మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో కెసిఆర్ సభ ఎంతో ఉత్సాహాన్ని నింపిందని అంచనాలకు మించి సీఎం సభకు ప్రజలు తరలి వచ్చారన్నారు.తెలంగాణ రాష్ట్రంలోకాంగ్రెస్ బీజేపీ పార్టీలు కనుమరుగు కావడం ఖాయమని రైతు బంధు వద్దు సంక్షేమ పథకాలు ఆపండి అంటూ కాంగ్రెస్ లేఖలపై అన్నదాతలు ప్రజలు ఆగ్రహంతో ఉన్నారన్నారు. గిరిజనులను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సీఎం కెసిఆర్ పాలనలో గిరిజనుల ఆత్మ గౌరవం పెరిగిందన్నారు.వెయ్యి రూపాయలు ఇచ్చి గుడంబా పోస్తే ఓట్లు వేసే వారు గిరిజనులు అనే అహంకార పూరిత మాటలు కాంగ్రెస్ నాయకులవని రేవంత్ రెడ్డి గిరిజనులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు.కాంగ్రెసోళ్లను నమ్మితే మోసపోతామని రైతులకు పింఛన్ దారులకు కేసీఆర్ అండగా ఉన్నారని అన్నారు.బిఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ కాపీకొడుతోందని మంత్రి ఆరోపించారు.బిఆర్ఎస్ అద్భుతమైన మేనిఫెస్టోతో ప్రజల్లోకి దూసుకు పోతున్నదనిరైతు బంధు సృష్టికర్త కేసీఆర్ వచ్చేసారి 16 వేలు ఇవ్వనోతున్నామని అన్నారు.గతంలో ప్రభుత్వాలు రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తే సీఎం కెసిఆర్ రైతులకు డబ్బులు ఇస్తున్నారని మంత్రి అన్నారు. ప్రభుత్వంపై ఏటా 13 వందల కోట్ల రూపాయల అదనపు భారం పడబోతున్న 400 లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నామని సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3 వేలు రేషన్ కార్డులు ఉన్న వాళ్లకు 6 కిలోల సన్నబియ్యం ఇవ్వబోతున్నామని మంత్రి అన్నారు.రైతు బీమా లాగానే 5 లక్షల బీమా కోటి కుటుంబాలకు మందికి చెయ్యబోతున్నమని బిఆర్ఎస్ గెలిచాక ఆసరా పింఛన్లు 5వేలు చేయబోతున్నమనిఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల చికిత్స ఉచితంగా అందించబోతున్నమని అన్నారు.కాంగ్రెస్ ను11 సార్లు గెలిపిస్తే వ్యవసాయం దండగ చేశారని 11 సార్లు రైతు బంధు ఇచ్చి వ్యవసాయం పండుగ చేసింది సీఎం కేసీఆర్ అని అన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైనట్టే

## యశస్విని రెడ్డిని స్వాగతిస్తున్నాం : కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి



**పెద్దవంగర, అక్టోబర్ 28, (మనం న్యూస్):** పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థిగా యశస్విని రెడ్డిని ప్రకటించడం స్వాగతిస్తున్నామని, పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి అన్నారు. శనివారం మండలంలోని కొరిపల్లి గ్రామంలో ప్రతి ఇంటి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన 6 గ్యారంటీలను మండల పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ తో కలిసి ప్రజలకు వివరిస్తూ ఈసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినందుకుగాను సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని అన్నారు,రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి నేతృతవంలోని సబ్బండ వర్గాలకోసం అభివృద్ధి కోసం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి ఝాన్సీ యశస్విని రెడ్డి గెలుపు కోసం గ్రామ ప్రజలందరికి ఈ 6 గ్యారెంటీలు (1)మహాలక్ష్మి ప్రతీ నెల 2500 (2)రైతు భరోసా 15000 (3)యువ వికాసం విద్యార్థులకు 5లక్షల భరోసా (4)గృహ జ్యోతి (5) ఇందిరమ్మ ఇండ్లు (6) చేయూత ప్రతీ ఒక్కరికి 4000 ఆసరా పింఛన్ లను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని, ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్సోజు సతీష్, నాయకులు ఎర్ర ఉపేందర్, ఎర్ర అనిల్, ఎర్ర సురేష్, ఎర్ర చందు, ఎర్ర నవీన్, ఎర్ర చరణ్, వెలిశాల గణేష్, రంగు రమేష్, కలకోటి వెంకన్న, ఉట్ల రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, రంగు కొమరయ్య, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా వేట వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**గార్ల, అక్టోబర్ 28 (మనం న్యూస్):** గార్ల మండల పరిధిలోని స్థానిక మర్రిగూడెం వేట వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శనివారం శ్రీదేవి భూదేవి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసంలో 15 రోజులపాటు శ్రీ వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. సర్వాలంకృతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి సమేత శ్రీదేవి భూదేవి గోదాదేవి ఉత్సవ విగ్రహాలను పూల మాలలతో అలంకరించిన ప్రత్యేక పల్లకిలో ప్రతిష్టించి మేల తాళాలతో ఊరేగిస్తూ ఎదుర్కోళ్లు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తలంబ్రాలు డోర్నకల్ మండలం అమ్మపాలెం గ్రామ వాస్తవ్యులు మల్లెం వంశస్థులు వెంకట నారాయణ కమల మల్లం పరీకిషన్ నరేందర్ పద్మ దంపతులు తీసుకురాగా అన్నం అనిల్ పూజిత సముద్రాల శేషాచార్యులు జోష్న దేవి తాటికొండ తరుణ్ అభిజ్ఞ యాదగిరి శ్రీనివాస స్వామి వసుంధర నరేందర్ పద్మ వెంకట్ నారాయణ కమల దంపతులు పీటలపై కూర్చోగా కళ్యాణ తంతును అర్చకులు కండ్లకుంట్ల వెంకటాచార్యులు కృష్ణమాచార్యులు పవన్ కుమార్ రామాయణం శేషు స్వామి మధు రాముస్వామి అచ్యుత్ ఆచార్య తరుణగిరి యాదగిరి స్వామి లు వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రం ప్రకారం ఘనంగా నిర్వహించారు. మహోత్సవానికి ఖమ్మం హైదరాబాద్ నల్లగొండ ˊస హా ం ా ్య ˆ ఎ ట మహబూబాబాద్ జిల్లాల నుండి వచ్చిన భక్తులు కళ్యాణ తంతును తిలకించి భక్తిపారవశ్యం తో మునిగితేలారు. కళ్యాణం సందర్భంగా ఎస్సై బానోతు వెంకన్న పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పరుచూరి కుటుంబరావు కనకలక్ష్మి దంపతులు కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి నందనం కవిత, ఆలయ కమిటీ చైర్మన్ అమర్చంద్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ బూడిద రాణి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ ,ఎంపీపీ శివాజీ చౌహాన్ ,మర్రిగూడెం సర్పంచ్ భూక్యా బుజ్జి, గార్ల సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ,రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి భూక్య కన్నానాయక్, పుల్ల ఖండం రమేష్ బాబు, శ్రీనివాస్ గుప్తా, కనక శేఖరం ,మల్లీ బాబు ,హరి, టీటీడీ ధర్మ ప్రచార కమిటీ సభ్యులు రాములు నాయక్ ,జితేందర్ అగర్వాల్, పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ

## –రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి

**దంతాలపల్లి,అక్టోబర్ 27(మనం న్యూస్):**తెలంగాణ రైతుల పై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరు కారుస్తూ,కపట ప్రేమ చూపిస్తుందని బీఆర్ఎస్ నాయకులు రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి అన్నారు. రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేయడానికి వీల్లేదు,రైతు బంధు ఆపాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన దానికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు... కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పాలిట కపట ప్రేమ చూపిస్తుందని అనడానికి ఇదే నిదర్శనం అన్నారు. రైతులకు రైతుబంధు,రైతు భీమా,24 గంటల కరెంటు, నిరంతరం కాళేశ్వరం జలాలు, సరైన సమయంలో విత్తనాలు,పండిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ కేసీఆర్ గారు రైతులను కడుపులో పెట్టి కాపాడుతుంటే,కాంగ్రెస్ పార్టీ మాత్రం రైతుల పాలిట రాబంధు పాలన తీసుకొచ్చి మళ్ళీ గోస పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది అని మండిపడ్డారు.కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతిగా ఉందని అన్నారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే కరెంటు కాటు తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల యూత్ నాయకులు తొర్రూర్ మార్కెట్ డైరెక్టర్ వీరబోయిన కిషోర్ కుమార్, గుండే రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణా తరగతులకు హాజరవ్వాలి : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, అక్టోబర్ 28(మనం ప్రతినిధి):** ఎన్నికల శిక్షణా తరగతులకు విధులను కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల శిక్షణ తరగతులు నిర్వహణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెలాఖరులో నిర్వహించే ఎన్నికల శిక్షణా తరగతులకు విధులు కేటాయించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లా కేంద్రంలోని ఫాతిమా స్కూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను విడతలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.శిక్షణ తరగతులకు హాజరయ్యే అధికారులకు తగు సమాచారం పంపేలా బల్క్ మెసేజ్ ప్రక్రియను వినియోగించుకోవాలని ఈ డిస్టిక్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు .ఈ సమావేశంలో జెడ్పి డిప్యూటీ సీఈఓ నర్మద సిపిఓ స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**గార్ల, అక్టోబర్ 28(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించిన నాయకులు కార్యకర్తలందరం కలసి కట్టుగా పని చేసి బారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టిన రోజు బహుమతిగా అందిస్తామని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.అనాథ శరణాలయంలో అనాథలకు బట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావుతోపాటుగా గార్ల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి ,గుండా వెంకట్ రెడ్డి , భూక్య నాగేశ్వరావు , జువ్వాజి శీను , జరుపుల పృథ్వి, బాపనపల్లి సుందర్, గూగులోత్ హరి ,గార్ల మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుముల గంగా, పిల్లలమర్రి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు..

## –సి ఐ సత్యనారాయణ, ఎస్ఐ రమేష్ బాబు

**దంతాలపల్లి, అక్టోబర్28(మనం న్యూస్):** ఎన్నికలను దృష్ట్యా కేంద్ర బలగాలతో మండల కేంద్రంలో కవాతును నిర్వహించారు. ఈ సందర్భంగా తొర్రూరు సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుటకు కేంద్ర బలగాలు పనిచేస్తున్నాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంధ బస్తును ఏర్పాటు చేశామని ఎవరైనా ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ బాబు ,పోలీస్ సిబ్బంది, బెటాలియన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

